13. మహాత్ముడు

Class :- III Subject :- Telugu

Name :-

## పిల్లలూ...కింది పేరాలను చదవండి.

తల్లి పుత్లీబాయి ప్రతిరోజూ గాంధీకి ఎంతో ప్రేమతో కథలు చెప్పేది. ఆయన ఎంతో ఆసక్తితో వినేవాడు. గాంధీజీ ఆసక్తిని ఆయన తండ్రి గ్రహించాడు. ఆయన ఒక రోజున "శ్రవణ కుమారుని నాటకం" అనే పుస్తకాన్ని గాంధీజీకి కొనిచ్చాడు. గుడ్డివాళ్ళయిన తల్లిదండ్రులకు సేవచేసిన శ్రవణుని కథ గాంధీని బాగా ఆలోచింపజేసింది. తాను కూడ శ్రవణుని లాగ తల్లిదండ్రులకు, పెద్దలకు సేవ చేయాలని అనుకున్నాడు. అప్పటినుంచి తల్లిదండ్రుల మాటను జవదాటేవాడు కాదు.

అట్లాగే ఒకసారి గాంధీజీ "సత్యహరిశ్చంద్ర" నాటకం చూశాడు. హరిశ్చంద్రుడు సత్యం కోసం పడిన కష్టాలను నాటకంద్వారా గాంధీజీ తెలుసుకున్నాడు. నాటి నుండి తానుకూడా సత్యాన్నే పలుకాలని నిర్ణయించుకున్నాడు. చిన్నప్పటి ఈ సంఘటనలు గాంధీజీ జీవితంలో చెరగని ముద్ర వేశాయి. జీవితంలో క్రమశిక్షణ, సత్యం, అహింస మొదలైన మార్గాలను ఆయన అనుసరించాడు.

## I. సరియైన సమాధానంను క్లిక్ చేయండి.

1. ప్రతిరోజు గాంధీజీకి ప్రేమతో కథలు ఎవరు చెప్పేవారు?

కరం చంద్ గాంధీ　　పుత్లీబాయి

2. గాంధీజీ ఆసక్తిని గ్రహించింది ఎవరు?

కరం చంద్ గాంధీ　　పుత్లీబాయి

3. కరం చంద్ గాంధీ,గాంధీజీకి ఇచ్చిన పుస్తకం ఏమిటి?

సత్య హరిశ్చంద్ర　　శ్రవణ కుమారుని నాటకం

4. గుడ్డి వాళ్ళయిన తల్లిదండ్రులకు సేవ చేసినది ఎవరు?

సత్య హరిశ్చంద్రుడు　　శ్రవణుడు

5. హరిశ్చంద్రుడు......కోసం కష్టాలు పడ్డాడు.

అసత్యం　　సత్యం

పిల్లలూ..10/10 వచ్చాక మీ నోట్ బుక్ లో రాసుకోండి.



LIVEWORKSHEETS